ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 10.07.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు న్యూజిలాండ్ లో పర్యటిస్తారు.
2. ఒక దేశం, ఒకే ఎన్నిక ప్రతిపాదిత చట్టాన్ని పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఈరోజు, రేపు గోవాలో విస్తృత సంప్రదింపులు జరుపుతుంది.
3. దేశ విద్యుత్ డిమాండ్‌లో 50 శాతానికి పైగా క్లీన్ ఎనర్జీ ద్వారా తీర్చడం ఇది రెండోసారి అని కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.
4. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

-------------------------------

**PM - WELCOME - NEW ZEALAND**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు న్యూజిలాండ్ లో పర్యటిస్తారు. మోదీకి స్వాగతం పలికేందుకు ఆక్లాండ్‌లో ముమ్మరంగా ఏర్పాట్లు జరిగాయి. ప్రవాస భారతీయులతో పాటు, న్యూజిలాండ్ ప్రజలు ఆయనకు స్వాగతం పలికేందుకు ఎంతో ఆసక్తిగా ఉన్నారు. న్యూజిలాండ్ ప్రస్తుతం తమ మావోరీ నూతన సంవత్సరం అయిన మతారికి పండుగను జరుపుకుంటోంది. ఇది ఆశాభావం, సరికొత్త ప్రారంభాలకు చిహ్నం. దాదాపు నాలుగు దశాబ్దాలలో ఒక భారత ప్రధాని న్యూజిలాండ్‌ను సందర్శించడం ఇదే తొలిసారి. ఈ రెండు విశేషాలు ఒకేసారి జరగడం ఈ పర్యటనకు ఒక ప్రత్యేక ప్రాముఖ్యతను చేకూర్చింది.

భాగస్వామ్య సాంస్కృతిక విలువలు, పరస్పర గౌరవంతో కూడిన భారత్-న్యూజిలాండ్ దేశాల మధ్య స్నేహ బంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇదొక గొప్ప అవకాశంగా భావిస్తున్నారు.

**NSD**

**-------------------------**

**PM MODI - MCG VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి ప్రతిష్టాత్మకమైన మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ ని సందర్శించారు. ఈ పర్యటన భారత్-ఆస్ట్రేలియా సంబంధాలలో క్రీడా దౌత్యం పెరుగుతున్న ప్రాముఖ్యతను చెబుతోంది. ఇరువురు నాయకుల మధ్య క్రికెట్ సహకారం, క్రీడా మౌలిక సదుపాయాలు, అథ్లెట్ల అభివృద్ధి, పరస్పర జ్ఞానాన్ని పంచుకోవడం, IPL-BBL భాగస్వామ్యంతో పాటు.. 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్, భారతదేశ 2036 ఒలింపిక్స్ బిడ్‌తో సహా రాబోయే ప్రధాన అంతర్జాతీయ క్రీడా ఈవెంట్‌ల ముందస్తు సహకారంపై చర్చలు జరిగాయి.

**S/B - PM MODI**

**NSD**

**-------------------------**

**GOA -ONOE**

ఒక దేశం, ఒకే ఎన్నిక' ప్రతిపాదిత చట్టాన్ని పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఈరోజు, రేపు గోవాలో విస్తృత సంప్రదింపులు జరపుతుంది. తన సిఫార్సులను ఖరారు చేయడానికి ముందు సమాజంలోని వివిధ వర్గాల నుండి అభిప్రాయాలను సేకరించేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రక్రియలో భాగంగా ఈ కమిటీ గోవాలో పర్యటిస్తోంది. పార్లమెంట్ సభ్యుడు పి. పి. చౌదరి అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీ.. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు 2024ను పరిశీలిస్తోంది. ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా కమిటీ.. రాష్ట్ర రాజకీయ కార్యనిర్వాహకవర్గం, గోవా శాసనసభ సభ్యులు,

ప్రభుత్వ సీనియర్ అధికారులు, ప్రధాన ఎన్నికల అధికారి, రాజకీయ పార్టీలు, న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, మీడియా సంస్థలు, ఇతర భాగస్వాములతో సంభాషించనుంది. కమిటీ దేశవ్యాప్త అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ముంబై, డెహ్రాడూన్, చండీగఢ్, షిమ్లా, బెంగళూరు, గాంధీనగర్‌లలో ఇటువంటి సంప్రదింపులు జరిగాయి.

**NSD**

**-------------------------**

**JOSHI-CLEAN ENERGY**

దేశ విద్యుత్ డిమాండ్‌లో 50 శాతానికి పైగా క్లీన్ ఎనర్జీ ద్వారా తీర్చడం ఇది రెండోసారి అని కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. ఈ నెల 6వ తేదీన మొత్తం విద్యుత్ సరఫరాలో పునరుత్పాదక ఇంధన వనరుల వాటా 50.2 శాతంగా ఉందని జోషి పేర్కొన్నారు. దేశ స్వచ్ఛ ఇంధన వ్యవస్థ, విశ్వసనీయతకు ఇది ఒక నిదర్శనమని మంత్రి అభివర్ణించారు. భారత్ స్థిరమైన, పర్యావరణ అనుకూల వృద్ధిని వేగంతో, దృఢ సంకల్పంతో ముందుకు తీసుకెళ్తోందని అన్నారు.

**NSD**

**-------------------------**

**NITI AAYOG-MEETING**

నీతి ఆయోగ్ సభ్యురాలు డాక్టర్ జోరామ్ అనియా, యునిసెఫ్ ఇండియా ప్రతినిధి సింథియా బృందంతో న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. బాలల కేంద్రియ అభివృద్ధి, పాఠశాల విద్య, మానవాభివృద్ధిపై పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడంపై వీరు చర్చించారు. ముఖ్యంగా ఆకాంక్షాత్మక జిల్లాలు, బ్లాకులలో సురక్షితమైన, అందరికీ సమానమైన అభ్యాసం, ప్రాథమిక అక్షరాస్యత-సంఖ్యా నైపుణ్యాలు, ఉపాధ్యాయ విద్య, విద్యార్థుల సంక్షేమం, సైబర్ భద్రత, డిజిటల్ సెక్యూరిటీ వంటి అంశాలపై ఈ చర్చలు ప్రధానంగా సాగాయి. ఈ సమావేశంలో డాక్టర్ అనియా మాట్లాడుతూ.. విధాన రూపకల్పన, సమాజ భాగస్వామ్యం, విపత్తులను తట్టుకునే

సామర్థ్యం, బాలల సంక్షేమం, విద్యా ఫలితాలను మెరుగుపరచడంలో మహిళా స్వయం సహాయక సంఘాల పాత్రను వివరించారు.

**NSD**

--------------------------

**BJP-WEST BENGAL RS**

పశ్చిమ బెంగాల్ రాజ్యసభ ఉపఎన్నికలకు తమ అభ్యర్థులుగా సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్, ప్రకాష్ చిక్ బారైక్‌ల పేర్లను బీజేపీ ప్రకటించింది. ఈ స్థానాలకు ఈ నెల 24న ఉపఎన్నికలు జరగనున్నాయి. అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఈ ముగ్గురు నాయకులు నిన్న బీజేపీలో చేరారు.

**NSD**

--------------------------

**Ayatollah Ali Khamenei**

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు మషద్‌లోని ఇమామ్ రెజా మజార్ వద్ద ముగిశాయి. ఆయనకు చివరిసారిగా వీడ్కోలు పలికేందుకు వేలాది మంది మద్దతుదారులు అక్కడకు తరలివచ్చారు. ఆయన పెద్ద కుమారుడు సయ్యద్ ముస్తఫా ఖమేనీ మతపరమైన ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో అయాతొల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ ఘటన పశ్చిమ ఆసియా ప్రాంతమంతటా తీవ్రమైన ఘర్షణలకు దారితీసింది.

**NSD**

--------------------------

**IMD-WEATHER**

ఉత్తరాఖండ్‌లో ఈరోజు అక్కడక్కడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, అస్సాం,

మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

రాబోయే 3-4 రోజుల్లో ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో భారీ వర్షాలు కురవవచ్చని ఆ శాఖ పేర్కొంది. ఇదే సమయంలో కర్ణాటక, కేరళ, మాహే, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉండవచ్చని తెలిపింది.

**NSD**

-------------------------

**TEST CRICKET - IND VS ENG**

మహిళల క్రికెట్‌లో లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే టెస్ట్ మ్యాచ్‌లో భారత్ - ఇంగ్లాండ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాకు ప్రారంభమవుతుంది. భారత్, ఇంగ్లాండ్ మహిళల క్రికెట్ జట్లు తలపడటం ఇది 16వ సారి. గత 15 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ కేవలం ఒకే ఒక్కసారి విజయం సాధించగా, భారత్ మూడు విజయాలను తన ఖాతాలో వేసుకుంది. మిగిలిన 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

**NSD**

-------------------------

**MORN FIFA-QUARTER-FINAL**

ఫిఫా ప్రపంచకప్‌లో భాగంగా అమెరికాలోని బోస్టన్‌లో జరిగిన మొదటి క్వార్టర్ ఫైనల్‌లో మొరాకోపై 2-0 గోల్స్ తేడాతో విజయం సాధించి ఫ్రాన్స్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ విజయంతో ఫ్రాన్స్ చరిత్రలోనే తొలిసారిగా వరుసగా మూడోసారి ప్రపంచకప్ సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇక ఈ రాత్రి జరగనున్న రెండో క్వార్టర్ ఫైనల్‌లో స్పెయిన్, బెల్జియం దేశాలు తలపడుతాయి. మిగిలిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లలో నార్వే జట్టు ఇంగ్లాండ్‌తో, అలాగే డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా ఆదివారం ఉదయం స్విట్జర్లాండ్‌తో తలపడుతుంది.

**NSD**

**--------------------------**

**JAISHANKAR-OMAN ARRIVAL**

కువైట్ పర్యటనను ముగించుకుని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఒమన్ చేరుకున్నారు. ఒమన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ షేక్ అహ్మద్ అల్ మస్కారీ ఆయనకు స్వాగతం పలికారు.ఒమన్ పర్యటనను పూర్తి చేసిన తర్వాత, ఆయన ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి 2028-29 కాలపరిమితికి సంబంధించి భారతదేశ అధికారిక ప్రచారాన్ని ప్రారంభించడానికి న్యూయార్క్ వెళతారు. ఆ తర్వాత, మూడవ భారత్-యూరోపియన్ యూనియన్ వాణిజ్య, సాంకేతిక మండలి సమావేశానికి హాజరవడానికి, అలాగే యూరోపియన్ యూనియన్, బెల్జియం దేశాల విదేశాంగ మంత్రులతో చర్చలు జరపడానికి ఈనెల 14, 15 తేదీలలో బ్రస్సెల్స్ సందర్శిస్తారు.

**NSD**

**--------------------------**

**TRIPTI :: JAIRAJ MP-II**
**10.07.2026**

**PM - WELCOME - NEW ZEALAND**

Auckland is buzzing with excitement ahead of Prime Minister Narendra Modi’s visit to New Zealand. Nearly four decades after the last visit by an Indian Prime Minister, both the Indian community and New Zealanders are looking forward to this historic occasion.

**(V/C - MANJU MEENA)**

"***Preparations are in full swing in Auckland to welcome Prime Minister Narendra Modi. Along with the Indian diaspora, many New Zealand people are also eager to greet him with the traditional Māori welcome, “Kia Ora Modi.”***

**BYTE: BYTE: SIMON WATTS,**

***New Zealand’s Minister for Revenue and Climate Change ( part from 5:00 minute to 5:50 minutes in the audio recording) Women, youth, business leaders, academics and community***

***members see the visit as the beginning of a new chapter in India-New Zealand relations. They believe it will further strengthen cooperation in trade, education, investment, sports and cultural exchanges.***

***Members of the Indian diaspora say that the visit of an Indian Prime Minister after nearly 40 years is a moment of pride and deep emotion for them. New Zealanders also see the visit as an opportunity to further strengthen the friendship and partnership between the two countries.***

**(BYTES: WOMAN REPRESENTATIVE, YOUTH, BUSINESS LEADER, ACADEMIC)**

***The Indian community continues to serve as a living bridge between India and New Zealand. Prime Minister Modi's visit is expected to add fresh momentum to bilateral ties while further strengthening the people-to-people connection between the two nations. MANJU MEENA FROM AUCKLAND, NEW ZEALAND FOR ALL INDIA RADIO.***

**MANJU MEENA FROM AUCKLAND/NEW ZEALAND/MAIL/0640**

**TRIPTI MP-II**

**10.07.2026**

**PM MODI - MCG VISIT**

Prime Minister Narendra Modi, along with Australian Prime Minister Anthony Albanese, visited the iconic Melbourne Cricket Ground (MCG) today. The visit highlights the growing role of sports diplomacy in India-Australia relations. The discussions between both the leaders focused on cricket cooperation, sports infrastructure, athlete development, knowledge sharing, the IPL-BBL partnership, and collaboration ahead of major global sporting events, including the 2032 Brisbane Olympics and India's 2036 Olympic bid.

**CHIRAG/DD/NET/0746**

**GAURAV DP-I 10.07.2026**

**NITI AAYOG-MEETING**

NITI Aayog Member Dr Joram Aniya held interaction with UNICEF India Representative Cynthia McCaffrey and her delegation in New Delhi to strengthen collaboration on child-centric development, school education, and human development. According to NITI Aayog, the discussions focused on safe and inclusive learning, foundational literacy

and numeracy, teacher education, student well-being, cyber safety, and digital security, particularly in Aspirational Districts and Blocks. During the meeting, Dr Aniya also stressed evidence-based policymaking, community participation, disaster resilience, and the role of women's Self-Help Groups in improving child welfare and education outcomes.

**SAKLEN/1127 HRS**

**TRIPTI MP I**
**10.07.2026**

**BJP-WEST BENGAL RS**

BJP has announced the names of Sukhendu Sekhar Roy, Sushmita Dev, and Prakash Chik Baraik as its candidates for the Rajya Sabha by-polls in West Bengal. The by-polls to these seats will be held on the 24th of this month. The three leaders joined the BJP yesterday after quitting the All India Trinamool Congress.

**<><>CB/ ANUPAM/RISHU/0500**

**TRIPTI MP-II**
**10.07.2026**
**TEST CRICKET - IND VS ENG**

In Women's Cricket, Harmanpreet Kaur-led India will take on hosts England in the historic One-off Test match at Lord's Cricket Ground in London today. The match is scheduled to begin at 03:30 PM, Indian Time. This match is a landmark occasion for Lord's as it's the first Women's Test match to have been played at the Ground. More than 33 thousand people have already secured their seats for this 4-day Test, breaking the UK women's Test match record.

The women cricket teams of India and England will be facing each other in the 16th Test this time. England have only won once, while India have three wins to their name. The remaining 11 have ended in draws.

**<<>> CHIRAG/NET/0723**

**TRIPTI :: JAIRAJ MP-II 10.07.202**

**NEW ZEALAND - MATARIKI FESTIVAL**

New Zealand is celebrating Matariki, the Māori New Year-a time of hope, remembrance and new beginnings. On this auspicious occasion, Prime Minister Narendra Modi begins his historic two-day visit to New Zealand, the first by an Indian Prime Minister in nearly four decades. The coincidence of these two events has added a special significance to the visit, with many seeing it as an opportunity to strengthen the bonds of friendship between India and New Zealand, rooted in shared cultural values and mutual respect.

**MANJU MEENA/AUCKLAND/NEW ZEALAND/MAIL/0657.**

**TRIPTI** **MP-I**
**10.07.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red alert for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall in Uttarakhand today. While in some parts of Arunachal Pradesh, Assam, Meghalaya, Sub-Himalayan West Bengal, Sikkim and Uttar Pradesh heavy to very heavy rainfall is expected today. The weather agency estimated heavy rainfall over Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh, Bihar, East Madhya Pradesh and Madhya Maharashtra over the next 3-4 days. Karnataka, Kerala, Mahe, Nagaland, Manipur, Mizoram, Tripura, Tamil Nadu, Puducherry and Karaikal are expected to witness similar weather conditions during the same period.

Meanwhile, since morning today, several areas of the National Capital are witnessing very light to light rainfall. The Met Department has issued a yellow alert for light to moderate rainfall over the National Capital today.

**<<>> SAKLEN/0720**

**GAURAV** **DP-1**
**10.07.2026**
**JOSHI-CLEAN ENERGY**

New and Renewable Energy Minister Pralhad Joshi today said that

clean energy met over 50 percent of the country's electricity demand for the second time. In a social media post, Mr Joshi said that renewable sources contributed 50.2 percent of the power supply on the 6th of this month. The Minister called this a testament to the growing strength and reliability of India's Clean Energy ecosystem. He said that under the leadership of Prime Minister Narendra Modi, India continues to power sustainable growth with speed and determination.

**<><>DIPENDRA/RISHU/1147 HRS**

**GOA -ONOE**

The Joint Parliamentary Committee examining the proposed One Nation, One Election legislation will hold extensive consultations in Goa today and tomorrow. The Committee is visiting Goa as part of a nationwide exercise to gather views from different sections of society before finalising its recommendations. More from our correspondent:

**(V/C -MAHESH)**

***The Committee, chaired by Member of Parliament P. P. Chaudhary is examining the Constitution (One Hundred and Twenty-Ninth Amendment) Bill, 2024, and the Union Territories Laws (Amendment) Bill, 2024. During its two-day visit, the Committee will interact with the State Political Executive, Members of the Goa Legislative Assembly, senior government officials, the Chief Electoral Officer, political parties, legal experts, academicians, industry representatives, media organisations and other stakeholders. Similar consultations have already been held in Mumbai, Dehradun, Chandigarh, Shimla, Bengaluru and Gandhinagar as part of the Committee's nationwide outreach programme.Mahesh Chopade, Akashvani News Panaji***

**Ayatollah Ali Khamenei**

Former Iranian Supreme Leader Ayatollah Ali Khamenei has been laid to rest at the Imam Reza shrine in Mashhad as thousands of supporters gathered to pay their final farewells. His eldest son, Seyyed Mostafa Khamenei performed the ritual prayers.

Ayatollah Ali Khamenei was killed in US-Israeli strikes on 28th of February this year, triggering a widespread conflict across the West Asia region.